# మా గాంధీ

## బసవరాజు అప్పారావుగారు (1894 - 1933)

కొల్లాయి గట్టితే నేమీ
మాగాంధీ
కోమటై పుట్టితే నేమీ? ||కొల్లాయి||

వెన్న పూసా మనసు
కన్నతల్లి ప్రేమ
పండంటిమోముపై
బ్రహ్మ తేజస్సు ||కొల్లాయి||

నాల్గుపరకల పిలక
నాట్యమాడే పిలక
నాలుగూవేదాల
నాణ్యమెరిగిన పిలక ||కొల్లాయి||

బోసినోర్విప్పితే
ముత్యాల తొలకరే
చిరునవ్వు నవ్వితే
వరహాల వర్షమే ||కొల్లాయి||

చకచక నడిస్తేను
జగతి కంపించేను
పలుకు పలికితేను
బ్రహ్మవాక్కేను ||కొల్లాయి||

కౌశికుడు క్షత్రియుడు
కాలేదా బ్రహ్మఋషి
నేడు కోమటి బిడ్డ
కూడ బ్రహ్మర్షియె ||కొల్లాయి||

Keywords: basavarAju appArAo gAri geetAlu, mA gAndhI, kollAyi, kauSikuDu kshatriyuDu, brahmarushi, jagati kampincEnu, kOmaTi biDDa, gAndhI tAta, bOsi navvula tAta